ఊపందుకోని 'ఉపాధి'

- ప్రతి గ్రామంలో 15 మందికి పని
- నర్సరీ పనులకే పరిమితం
- మండలంలో 11,728 మంది కూలీలు



హన్మజిపల్లె నర్సరీలో పనులు చేస్తోన్న కూలీలు

గన్నేరువరం: గ్రామాల్లో వలసలు అరికట్టి ప్రజలకు ఉపాధి కల్పించేందుకు ప్రవేశపెట్టిన జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం లక్ష్యం దిశగా ముందుకుసాగడం లేదు. కేవలం హరిత హారం కార్యక్రమంలో భాగంగా పల్లెల్లో ఏర్పాటు చేసిన నర్సరీల్లో మాత్రమే పనులు కల్పిస్తున్నారు. ఇందులోను తక్కువ సంఖ్యలో కూలీలు పనులకు వెళ్తున్నారు. ప్రస్తుతం యాసంగి వరి సాగు పనుల్లో కూలీలు బిజీగా ఉన్నారని, సంక్రాంతి తర్వాత కూలీల నుంచి డిమాండ్ పెరగవచ్చని అధికారులు పేర్కొంటున్నారు.

- మండలంలో 16 గ్రామ పంచాయతీల్లో 11,728 మంది కూలీలు ఉన్నారు.
- 2022–23 సంవత్సరానికి సంబంధించి 330 కుటుంబాల్లోని 4,695 మంది కూలీలకు పనులు కల్పించారు.
- చెరువులు, కాల్వల్లో పూడికతీత, కందకాలు తవ్వడం, హరితహారంలో అవెన్యూ, కమ్యూనిటీ, మిడ్‌మానేరు డ్యాం వరద కాల్వలకు ఇరుపక్కల మొక్కలు నాటడం వంటి పనులు చేపట్టారు.
- 2022 మార్చి, ఏప్రిల్, మే నెలల్లో అత్యధికంగా రోజుకు 3 వేల మంది కూలీలు పని చేశారు.
- ఉపాధిహామీ పథకంలో నాలుగు కోట్లకు పైగా పనులు చేశారు. రెండు కోట్లకుపైగా పనులు కూలీల ద్వారా, కోటికిపైగా పనులు మెటీరీయల్ ద్వారా చేపట్టారు. 65 నుంచి 70 శాతం వరకు కూలీ డబ్బులు చెల్లించామని అధికారులు తెలిపారు.
- గతేడాది వేసవి కాలం ముగిసినప్పటి నుంచి ఉపాధిహామీ పథకంలో పనులు చేయడానికి క్రమక్రమంగా కూలీల సంఖ్య తగ్గుముఖం పడుతూ వస్తోంది.
- ఆగస్టు నుంచి హరితహారం, డిసెంబర్ నుంచి నర్సరీల్లో మొక్కల పెంపకం పనులను మాత్రమే అధికారులు కల్పిస్తున్నారు.
- ప్రతి గ్రామంలో 15 మంది చొప్పున మండలంలోని 16 గ్రామ పంచాయతీల్లో మొత్తం 240 కూలీలు రోజు పనులు చేస్తున్నారు.
- మండలంలో అనుకున్న బడ్జెట్ కన్నా అధికంగా పనులు కల్పించామని, కూలీల సంఖ్య తక్కువగా ఉన్నా ఫిబ్రవరి నుంచి మే వరకు కూలీల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు అంటున్నారు.
- 2023–24లో కూలీలకు రెండు లక్షల పనిదినాలు టార్గెట్‌గా పెట్టుకున్నామని దాదాపు రూ. 5 కోట్ల మేర పనులు కల్పించాల్సి ఉంటోందని అధికారులు పేర్కొన్నారు.
- మూడేళ్లలో జరిగిన పనులు, హాజరైన కూలీల సంఖ్యను పరిగణనలోకి తీసుకుని పని దినాలకు టార్గెట్ నిర్ణయించారు.
- కూలీలందరికి పనులు కల్పించడంతో పాటు కూలీ డబ్బుల చెల్లింపుల్లో ఇబ్బంది తలెత్తకుండా జాబ్‌కార్డుకు ఆధార్‌నంబర్ అనుసంధానం కార్యక్రమం చేపట్టారు. 11,728 మంది కూలీల్లో 7,000 మందికి అనుసంధానం కాగా మిగతా వారివి అనుసంధానం చేయడంలో అధికారులు, సిబ్బంది నిమగ్నమయ్యారు.



జాబ్‌కార్డుకు ఆధార్‌నంబర్ అనుసంధానంలో నిమగ్నమైన ఉపాధి సిబ్బంది

డిమాండ్‌కు అనుగుణంగా పనులు కల్పిస్తున్నాం



నర్సరీల పనులతో పాటు ఫార్మేషన్ రోడ్స్, పాం పాండ్స్ వివిధ రకాల పనులను గుర్తించాం. కూలీల డిమాండ్‌కు అనుగుణంగా పనులు కల్పిస్తున్నాం. రెండు లక్షల పని దినాలను కల్పించడమే లక్ష్యం. ప్రస్తుతం నర్సరీల్లో పనులు జరుగుతున్నాయి. కూలీల జాబ్‌కార్డులకు ఆధార్‌నంబర్ అనుసంధానం చేస్తున్నాం.

– స్వాతి, ఎంపీడీవో, గన్నేరువరం

పల్లెల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



రామడుగు: దేశరాజ్‌పల్లిలో రైతువేదికను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రవిశంకర్

రామడుగు: పల్లెలను అభివృద్ధి చేయడమే టీఆర్‌ఎస్ ప్రభుత్వ ధ్యేయమని, సీఎం కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవారం ప్రారంభోత్సవాలు, వివిధ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..చొప్పదండి నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. ఎంపీపీ కవిత, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి, వైస్‌ఎంపీపీ రాజగోపాల్‌గౌడ్, జిల్లా వైద్యాధికారి జువేరియా, ఏడీఏ రామారావు, ఏవో యాస్మిన్, ఎంపీడీవో రాజీవ్‌మల్హోత్ర, ఎంపీవో రాజగోపాల్‌రెడ్డి, రైతుబంధు మండల కన్వీనర్ జూపాక కరుణాకర్, జిల్లా కమిటీ సభ్యుడు వీర్ల సంజీవరావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

చొప్పదండి: ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని కోరుతూ ఈనెల 16న నిర్వహించే ఏసుక్రీస్తు వాగ్దాన పండుగ పోస్టర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. జీఆర్‌ఆర్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగే సభకు మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను ఆహ్వానించామని బిషప్ డాక్టర్ గుండేటి శాంతి కుమార్ తెలిపారు. ఏఎంసీ మాజీ చైర్మన్ చంద్రశేఖర్‌గౌడ్, మహేశ్, రామక్రిష్ణ, మహేశుని మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం

మండలంలోని సాంబయ్యపల్లి నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యేను సర్పంచ్ కొత్తపల్లి రామక్రిష్ణ, మాచర్ల రవీందర్, కాలువ సతీశ్, ఉదారం వేణు ఘనంగా సన్మానించారు. గ్రామ అభివృద్ధికి, ప్రధాన కూడళ్లలో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రత్యేక తరగతులు



ప్రత్యేక తరగతులకు హాజరైన విద్యార్థులు

చిగురుమామిడి: మండలంలోని గాగిరెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. జనవరి 1 నుంచి విద్యా సంవత్సరం పూర్తయ్యే వరకు తరగతులు కొనసాగనున్నాయి. ప్రతి రోజు సాయంత్రం నాలుగు గంటల నుంచి ఆరు గంటల వరకు ఒకటో తరగతి నుంచి ఏడో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించడంతో కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా విద్యార్థులు చదువుల్లో రాణించే అవకాశం ఉందన్నారు. సర్పంచ్ సన్నీల్ల వెంకటేశం, ఎస్‌ఎంసీ చైర్మన్ మంద శ్రీనివాస్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడంతో గ్రామస్తులు సైతం మద్దతు తెలిపారు. ముగ్గురు ట్యూటర్లకు రెండు వేల చొప్పున ఆరు వేలు సర్పంచ్ అందించారు.

క్లుప్తంగా

బాలల హక్కులు, చట్టాలపై అవగాహన



మాట్లాడుతున్న శోభారాణి

జమ్మికుంట: బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు మామిడ్ల శోభారాణి అన్నారు. పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శిశు సంక్షేమ, విద్యాశాఖ ఆధ్వర్యంలో బాలల హక్కులు, చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాల్య వివాహాల నిరోధక చట్టం, ఫోక్సో, జెజె యాక్టు, చైల్డ్ లైన్‌నంబర్ 1098, తదితర అంశాలు వివరించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, డీ ఈఓ జనార్దన్‌రావు, జిల్లా చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సంపత్, ఐసీడీపీవో, సోషల్ వర్కర్ , కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం నిధులతోనే అభివృద్ధి



మాట్లాడుతున్న శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు

సైదాపూర్: కేంద్రం నిధులతోనే గ్రామ పంచాయతీల అభివృద్ధి కొనసాగుతుందని, మండలంలో ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ చేసిన అభివృద్ధి పని ఒక్కటి కూడా లేదని బీజేపీ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచులు రమణారెడ్డి, రవిందర్‌రెడి, వెంకటరెడ్డిలు ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలో మాట్లాడారు. సీసీ రోడ్లు, డ్రైనేజీలు, జీపీ భవనాల నిర్మాణ పనులు కేంద్ర నిధులతో జరుగుతున్నాయని, ఉపాధి హామీ పథకం నిధులు బీజేపీ సర్పంచులు ఉన్న గ్రామాలకు కేటాయించకుండా ఎమ్మెల్యే వివక్ష చూపుతున్నారని అన్నారు. మండలంలో అభివృద్ధి పనులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మండలానికి మంజూరైన బీసీ గురుకులం పాఠశాల వసతి లేక పక్క నియోజకవర్గానికి తరలించారని, తిరిగి తీసుకురావాలనే ధ్యాస ఎమ్మెల్యేకు లేదన్నారు. రెండుసార్లు గెలిచినా డబుల్ బెడ్‌రూం ఇల్లు మండలంలో కట్టించలేదని, దత్తత గ్రామం ఎలబోతారంలో పురోగతి లేదన్నారు. బీజేపీ సర్పంచులు ఉన్న గ్రామాలకు నిధులు ఇచ్చే వరకు ఆందోళనలు తీవ్రతరం చేస్తామన్నారు. సమావేశంలో ఎంపీటీసీ మల్లేశం, రమేష్, శ్రీనివాస్‌లు ఉన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు వినతి



వినతిపత్రం ఇస్తున్న నాయకులు

హుజూరాబాద్: పట్టణంలో ఇందిరాగాంధీ విగ్రహం పునర్‌నిర్మించాలని బుధవారం కాంగ్రెస్ నాయకులు కమిషనర్ సమ్మయ్యకు వినతిపత్రం సమర్పించారు. అంబేడ్కర్ కూడలి వద్ద రోడ్డు విస్తరణలో భాగంగా విగ్రహం తొలగించి మళ్లీ ఏర్పాటు చేయడం మరిచారని వెల్లడించారు. పునఃప్రతిష్ఠించకుంటే ఆందోళనలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో నాయకులు కిరణ్, బాబు, సుశీల, పుష్పాలత, అప్సర్,రాజు, రవి, రవీందర్, దయాకర్, మధు, రమేష్, రాకేష్‌రెడ్డి, లావణ్య, అమర్, కుమారస్వామి, ఐలయ్య, రఘుపతి, విజేందర్, వేణు, రియాజ్, తిరుపతి, ప్రవీణ్ ఉన్నారు.

వివేకానందుడిని స్ఫూర్తిగా తీసుకోవాలి

రామడుగు: యువత స్వామి వివేకానందుడిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని తహసీల్దార్ రాజుకుమార్ అన్నారు. మండల కేంద్రంలోని న్యాక్ శిక్షణ కేంద్రంలో బుధవారం ధర్మజాగరణ సమితి ఆధ్వర్యంలో ముందస్తుగా స్వామి వివేకానందుడి జయంతి నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో రామడుగు సర్పంచ్ పంజాల ప్రమీలజగన్‌మోహన్‌గౌడ్, ధర్మజాగరణ సమితి ప్రతినిధులు పాకాల రాములుగౌడ్, సముద్రాల శ్రీనివాస్,రామస్వామి, భాస్కర్ పలువురు పాల్గొన్నారు.

మద్దతు ధర పెంచాలి

జమ్మికుంట: మద్దతు ధర లేక పత్తి రైతు నష్టపోతున్నాడని ధర పెంచి రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు వీరంనేని పర్శరాంరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని గండ్రపల్లిలో మాట్లాడారు. గతేడాది ఆశించిన దిగుబడి లేక రైతులు తీవ్రంగా నష్టపోయారని, ఈసారి మద్దతు ధర లేక ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. క్వింటాల్‌కు కనీసం రూ.14వేలు చెల్లించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పట్ల వివక్ష చూపుతున్నాయన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ



చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే రసమయి

శంకరపట్నం: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు బుధవారం ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కల్యాణలక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. గ్రామాల్లో పర్యటిస్తూ సమస్యలు తెలుసుకున్నారు. వెంట జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌లు సంజీవరెడ్డి, రంజిత్‌రావు, వసంత, మానస,రేణుక, వెంకటరమణారెడ్డి, రాజయ్య, ఎంపీటీసీలు సంపత్, శ్రీనివాస్ రెడ్డి, విండో చైర్మన్ సంజీవరెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వీరస్వామి, నాయకులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో లాభాలు



నవాబుపేట్‌లో మాట్లాడుతున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

చిగురుమామిడి: రైతులు ఆయిల్‌పామ్ సాగుకు ముందుకురావడం సంతోషించదగిన విషయమని ఎంపీపీ కొత్త వినీత అన్నారు. బుధవారం మండలంలోని నవాబుపేట్‌లో జెడ్పీటీసీ గీకురు రవీందర్, జిల్లా ఉద్యానశాఖ అధికారి శ్రీనివాస్‌తో కలిసి ఆయిల్‌పామ్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు 30 ఏళ్ల వరకు ఆదాయం, లాభాలు పొందవచ్చాన్నారు. మండలంలో 175 ఏకరాల్లో సాగుకు రైతుల నుంచి దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. చిగురుమామిడి సింగిల్‌విండో చైర్మన్ జంగ వెంకట్రమనారెడ్డి, ఏఓ రంజిత్‌కుమార్, మండల ఉద్యానశాఖ అధికారి బి. మంజువాణి, సర్పంచ్ ప్రవీణ్‌కుమార్, ఎంపీటీసీ మంకు స్వప్న, రైతు సమన్వయసమితి అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి, హనుమాండ్ల సత్యనారాయణ, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలి



పోటీలను ప్రారంభిస్తున్న ఎస్సై, సర్పంచ్ రమేష్

తిమ్మాపూర్: గ్రామీణ క్రీడాకారులను నాయకులు, గ్రామపెద్దలు ప్రోత్సహించాలని ఎదుగుదలకు సహకరించాలని ఎల్‌ఎండీ ఎస్సై ప్రమోద్‌రెడ్డి అన్నారు. తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్‌లో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు, సర్పంచ్ రావుల రమేష్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన క్రికెట్ పోటీలను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఆటలతోపాటు చదువులో రాణించాలని, క్రీడలతో శారీరక సామర్థ్యం పెరుగుతుందన్నారు. ఆటల్లో నైపుణ్యంతో పట్టు సాధించాలని, గెలుపోటములను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ప్రతీ మ్యాచ్‌లో సిక్స్ కొట్టిన వారికి వంద రూపాయలు, హ్యాట్రిక్ వికెట్లు తీసిన వారికి ఐదువందలు అందిస్తామని బుధారపు శ్రీనివాస్ ప్రకటించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కొత్త తిరుపతిరెడ్డి, ఉప సర్పంచ్ బేతి శ్రీనివాస్‌రెడ్డి, బుధారపు శ్రీనివాస్ కోఆప్షన్ సభ్యులు తాజుద్దీన్, వంగల శ్రీనివాస్‌రెడ్డి, గట్టయ్య, రాజు, రమేష్, చింటు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

మానకొండూర్: తపాలా జీవిత బీమాను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని తపాలా మెయిల్ ఓవర్సీస్ మల్లేశం కోరారు. మండలంలోని గట్టుదుద్దెనపల్లి గ్రామంలో బుధవారం గ్రామీణ తపాలా జీవిత బీమా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తక్కువ ప్రీమియంతో ఎక్కువ బోనస్ ఉంటుందని , ఇతర అంశాలను వివరించారు.

ఆధ్యాత్మికం

విరాళం అందజేత

జమ్మికుంట: మున్సిపల్ పరిధి అబాది జమ్మికుంటలో శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి దేవాలయం పునర్నిర్మాణానికి భక్తులు విరాళం అందజేశారని ఆలయ అభివృద్ధి కమిటీ కార్య నిర్వాహక కార్యదర్శి రాజేందర్ బుధవారం తెలిపారు. మాగంటి రమాదేవిచలపతిరావు రూ.10,116, ఇమ్మడి విజయలక్ష్మి వెంకటన్న రూ.10,116, కీ.శే పొనగంటి అంతమ్మవీరమల్లు జ్ఞాపకార్థం రూ.12,116, వడ్లకొండ వనజ శ్రీనివాస్ రూ.5,116, ఆవిర్నేని సంజన సంపత్‌రావు రూ.1,116 అందజేశారు. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మహేందర్, కోశాధికారి భాస్కర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్: ధనుర్మాసం ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో బుధవారం ఉదయం కుడారై ఉత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గోదాదేవికి 108 గంగాలాలతో పాయసాన్ని నివేదన చేయించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధరాచా ర్యులు, రామాచార్యులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు తీర్థ ప్రసాదం అందజేశారు. శుక్రవారం గోదారంగనాథస్వామి కల్యాణం నిర్వహిస్తామని తెలిపారు.

సమాచారం

17 నుంచి బహుజన రాజ్యాధికార యాత్ర

చొప్పదండి: బహుజన రాజ్యాధికార యాత్ర ఈ నెల 17 నుంచి చొప్పదండి నియోజకవర్గంలో కొనసాగుతుందని బహుజనులు యాత్రను విజయవంతం చేయాలని బీఎస్పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జక్కని సంజయ్‌కుమార్ కోరారు. మండల కేంద్రంలో బుధవారం పార్టీ ముఖ్య కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ నియోజకవర్గంలోని గ్రామాల్లో ప్రజలను చైతన్యం చేయడానికి పర్యటిస్తారని తెలిపారు. జిల్లా ఇన్‌చార్జి రాజేందర్, అధ్యక్షుడు శ్రీనివాస్, స్వరూప, రవిందర్, శేఖర్, తిరుపతి, షమీం, మండల, సెక్టార్ కన్వీనర్లు పాల్గొన్నారు.

ప్రత్యేక బస్సు సర్వీసులు

హుజూరాబాద్ : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ప్రత్యేక బస్సు సర్వీసులు నడుపుతున్నామని డిపో మేనేజర్ అర్పిత బుధవారం తెలిపారు. భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామంలో జరిగే వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని కొత్త కొండ దేవస్థానం వరకు బస్సులు నడుపుతామని, ప్రయాణికులు, భక్తులు బస్సు సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సంక్షిప్త వార్తలు

సమస్యలపై ఎమ్మెల్యే స్పందన కరువు

గంగాధర: వందల కోట్ల రూపాయలతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని గొప్పలు చెప్పుకుంటున్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ స్థానిక సమస్యలపై ప్రజలు మొరపెట్టుకున్న స్పందించడం లేదని టీపీసీసీ అధికార ప్రతినిధి మేడిపల్లి సత్యం విమర్శించారు. మండలంలోని కాసారం గ్రామం నుంచి గర్శకుర్తి వెళ్లే రహదారిని స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. రోడ్డు దెబ్బతిని ప్రజలు ఇబ్బంది పడుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. ఎన్నికలకు ముందు రోడ్డు బాగు చేస్తానని ఇచ్చిన హామీకి నాలుగేళ్లు అవుతుందన్నారు.

విద్యార్థులు పట్టుదలతో చదువుకోవాలి

గంగాధర: విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థాయిలో రాణించాలని మండలంలోని గట్టుభూత్కూర్ సర్పంచ్ కంకణాల విజయేందర్‌రెడ్డి ఇటుక బట్టీ కార్మికుల పిల్లలకు సూచించారు. గ్రామంలోని ఇటుక బట్టీల్లో పని చేసే కార్మికుల పిల్లలకు కనీస విద్యాప్రమాణాలు మెరుగుపరచడానికి బుదవారం ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక వర్క్‌సైట్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ విద్యార్థులకు ప్లేట్లు, నోట్‌బుక్కులు అందజేశారు.

కృత్రిమ కాలు అందజేత

ఇల్లందకుంట: మండలంలోని సిరిసేడు గ్రామానికి చెందిన మంద ప్రేమ్‌కుమార్ బోన్ క్యాన్సర్‌తో ఇటీవల ఎడమకాలు కోల్పోయాడు. కుటుంబ సభ్యులు ఆలయ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్‌ను సంప్రదించగా భగవాన్ మహావీర్ వికలాంగుల సహాయ సమితి, హైదరాబాద్ సహకారంతో ఆలయ ఫౌండేషన్ మార్గదర్శకుడు ఐఏఎస్ పరికిపండ్ల నరహరి ఆదేశాల మేరకు బుధవారం బాధితుడికి ఉచితంగా జైపూర్ ఫూట్‌ను అందించారు.

'కంటి వెలుగు' విజయవంతం చేయాలి

తిమ్మాపూర్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టేరెండో విడత కంటి వెలుగు కార్యక్రమం ఈనెల 18 నుంచి ప్రారంభం అవుతుందని, కార్యక్రమాన్ని సమష్టిగా విజయవంతం చేయాలని ఎంపీపీ కేతిరెడ్డి వనితదేవేందర్ రెడ్డి కోరారు. బుధవారం కంటి వెలుగు సన్నాహక సమావేశం నిర్వహించారు.

వీణవంక: కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ ముసిపట్ల రేణుక అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకుపోవాలని కోరారు.

ఇల్లందకుంట: ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ సరిగొమ్ముల పావని పేర్కొన్నారు. ప్రజలకు కంటి పరీక్షలు,మందులు, అందిస్తామన్నారు.

హుజూరాబాద్: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో కంటి వెలుగు కార్యక్రమంపై అధికారులు,ప్రజాప్రతినిధులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ చందు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

చొప్పదండి: కంటి వెలుగు కార్యక్రమానికి వచ్చే ప్రజలకు సౌకర్యాలు కల్పించి విజయవంతం చేయాలని ఎంపీపీ చిలుక రవీందర్ కోరారు.

గన్నేరువరం: కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ లింగాల మల్లారెడ్డి కోరారు.

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం గ్రామ పంచాయతీలో కంటి వెలుగు ఏర్పాట్లను బుధవారం వైద్య ఆరోగ్యశాఖ జాయింట్ డైరెక్టర్ రాజేశం పరిశీలించారు. ఫిబ్రవరి 15 వరకు కంటి వెలుగు కొనసాగుతుందన్నారు.



విద్యార్థుల క్షేత్రపర్యటన

చిగురుమామిడి: మండలంలోని బొమ్మనపల్లి జెడ్పీహెచ్‌ఎస్, ప్రైమరీ స్కూల్ విద్యార్థులు క్షేత్రపర్యటనలో పాల్గొన్నారు. బుధవారం గ్రామ శివారులోని ఓదెల మల్లికార్జునస్వామి గుట్టపైకి ఎక్కి స్వామివారిని దర్శించుకున్నారు. గుట్టచుట్టూ ఉన్న కాంటూర్ కందకాల ప్రాముఖ్యత, నీటి లభ్యత, తదితర విషయాలు ఉపాధ్యాయులు వివరించారు. గుట్టపై, చుట్టు పక్కల గుహల్లో నివసించే జంతువులు, పక్షుల తదితరవాటి గూర్చి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

ముందస్తు సంక్రాంతి వేడుకలు

చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్ నియోజకవర్గాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, నవోదయ విద్యాలయంలో, మున్సిపల్ కార్యాలయాల సమీపంలో బుధవారం ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. అందమైన ముగ్గులు వేసి, గొబ్బెమ్మలు పెట్టి, భోగి మంటలు వేశారు. విద్యార్థుల హరిదాసు, రైతుల వేషాధారణ ఆకట్టుకుంది. ఉపాధ్యాయులు పండుగల ప్రాధాన్యత గురించి వివరించారు. గాలిపటాలు ఎగరవేశారు. బొమ్మల కొలువు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పలువురు ముఖ్యఅతిథిలుగా హాజరై మాట్లాడారు. పండుగను పురస్కరించుకొని ము గ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందినవారికి బహుమతులు అందించారు.

– సాక్షి నెట్‌వర్క్



చొప్పదండి: ముగ్గులు వేస్తున్న నవోదయ విద్యార్థులు



చొప్పదండి: బహుమతులు అందిస్తున్న దీవెన, చైర్‌పర్సన్ నీరజ



హుజూరాబాద్: ముగ్గుల పోటీలు ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక



తిమ్మాపూర్: వేడుకల్లో విద్యార్థులు, టీచర్లు



మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ విజయ



గంగాధర: వేడుకల్లో చిన్నారులు

ఎమ్మెల్యే పరామర్శ

హుజూరాబాద్‌రూరల్/వీణవంక: హుజూరాబాద్‌రూరల్,వీణవంక మండలాల్లోని గ్రామాల్లో ఇటీవల మృతి చెందినవారి కుటుంబ సభ్యులను బుధవారం ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పరామర్శించారు. మృతికి కారణాలను తెలుసుకున్నారు.